# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI

శుక్రవారం, 29 నవంబర్ 2024




## మీ సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి

జర్నలిస్టుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంత్రికి సన్మానం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యలన్నీ తన దృష్టిలో ఉన్నాయని, ఖచ్చితంగా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నల్గొండ క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్, నల్గొండ నూతన కార్యవర్గ సభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, కలెక్టర్ ఇలా త్రిపాఠిని

మిగతా 3లో..



# సంక్షేమ శాఖలపై ఫోకస్!

## మెనూ అమలు, సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు
- ఒక్కో హాస్టల్ కు ఒక్కో ఇన్చార్జీ అధికారి నియామకం
- తనిఖీలు చేసి రిపోర్ట్ ఇవ్వాలని సర్కారు ఆదేశాలు
- నల్లగొండలో అదరపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీ
- శనివారం అధికారులకు దిశానిర్దేశం చేయనున్న కలెక్టర్

కమిటీ పర్యవేక్షణ సరిగ్గా సాగినా..!

### నల్లగొండ జిల్లాలో హాస్టలు, గురుకులాలు...

నల్లగొండ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లు 61 ఉండగా అందులో సుమారు 5000 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. అదేవిధంగా ఎస్టి హాస్టళ్లకు సంబంధించి 31 హాస్టల్లు ఉండగా 13 ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు 4,500 మంది విద్యార్థులు వసతి పొందుతూ విద్యను అభ్యసిస్తున్నారు. బీసీ హాస్టల్ లకు సంబంధించి జిల్లాలో 46 ఉండగా అందులో సుమారు 8,000 మంది వసతి పొందుతున్నారు. ఇక గురుకులాల విషయానికి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్సీ గురుకులాలు 29 ఉండగా సుమారు 19040 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అదేవిధంగా బీసీ గురుకులాలకు సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 32 గురుకులాలు ఉండగా అందులో 20720 మంది విద్యార్థులు, ఎస్టి గురుకులాలకు సంబంధించి 19 గురుకులాలు ఉండగా 8016 మంది విద్యార్థులు, అదేవిధంగా మైనార్టీ గురుకులాలకు సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 గురుకులాలు ఉండగా సుమారు 1000 మంది విద్యార్థులు విద్యనాభ్యసిస్తున్నారు. ఇక అంగన్వాడి విషయాలకు వచ్చేసరికి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2093 అంగన్వాడి కేంద్రాలు ఉండగా 70 వేల మంది విద్యార్థులు, 16 వేల మంది గర్భిణీలు, బాలింతలు లబ్ధి పొందుతున్నారు.



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకులలు, కస్తూరిబా పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో మెనూ అమలుతీరు, సౌక ర్యాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు కలెక్టర్ త్రిపాఠి జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా స్థాయి కమిటీ ఆయా మండలాల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ హాస్టళ్ల నిర్వహణ మెరుగయ్యేలా చూడాల్సి ఉంటుంది. అలాగే ఒక్కో హాస్టల్ కు జిల్లా,మండల స్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించనున్నారు. మండల స్థాయిలో పనిచేసే అధికారులు బృందంగా ఆయా హాస్టలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబాలు, అంగన్వాడి కేంద్రాలు సందర్శించి ఆయా హాస్టళ్ల పరిస్థితులపై రిపోర్టు ఇవ్వాల్సి ఉంటుంది. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందో లేదో పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులు వారానికోసారి కచ్చితంగా తమకు కేటాయించిన హాస్టళ్లను సందర్శించాల్సి ఉంటుంది.

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి

### నాణ్యత మెరుగుపరిచేందుకు..

జిల్లాలో గురుకులాలు, సంక్షేమ వసతి గృ హాలు, కస్తూరిబా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు ఒక్కోదానికి ఒక్కో అధికారిని ఇన్చార్జీగా నియమించనున్నారు. ఇన్చార్జీలు తమకు కేటాయించిన హాస్టలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా, అంగన్వాడి కేంద్రాలను వారానికోసారి సందర్శించాల్సి ఉంటుంది. భోజనంలో నాణ్యత లేకుంటే కలెక్టరు కు నివేదించాలి. అలాగే మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులు హాస్టళ్లలో వంట మనుషులతో కూడా మండల కమిటీలు సమావేశమై వారికి భోజనంలో నాణ్యతపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. కూరగాయలు మురిగిపోకుండా చూడడం, తాగు నీరు కలుషితం కాకుండా చూసుకోవడం, ఆవరణలో మురికి పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా మండల, జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షించాలి. అక్కడ వసతులు, భోజనం నాణ్యత మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రత్యేకాధికారిదే. ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి అధికారుల కమిటీలు ఆయా హాస్టళ్లను

మిగతా 2లో..

# డిసెంబర్ 5లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి తో మంత్రి రివ్యూ మీటింగ్



నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళను డిసెంబర్ 5లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.
గురువారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ఇలా త్రిపాటితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిసెంబర్ 5 లోగా కొనుగోళ్ళను పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# త్వరలో రైతులందరికీ రైతు భరోసా

- తెలంగాణ వ్యాప్తంగా రైతు సభలు
- డిసెంబర్ 7 సీఎం చేతుల మీదుగా బ్రాహ్మణ వెల్లంల డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, మెడికల్ కళాశాలలో ప్రారంభోత్సవం
- జిల్లాలో మిగిలిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: రైతులందరికీ త్వరలోనే రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలో జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా త్వరలో రైతు సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 7న బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, నల్గొండలోని మెడికల్ కళాశాలకు సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎన్జీ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రిజర్వాయర్ ను ఇప్పటికే నింపడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో చుట్టుపక్కల గ్రామాలలో భూగర్భ జలాలు

మిగతా 3లో..

# సంక్షేమ శాఖలపై ఫోకస్!



మొదటిపేజీ తరువాయి..

సందర్శించి పర్యవేక్షిస్తాయి. తద్వారా నాణ్యమైన భోజనం అందడంతో పాటు సౌకర్యాలు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

- **అదనపు కలెక్టర్ కమిటీ హెడ్ గా...**

జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కమిటీలో జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హెడ్ గా వ్యవహరిస్తారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్, ఫుడ్ సేఫ్టీ అధికారిని స్వాతి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాల ఆర్సిఓ లు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి కోటేశ్వరరావు, ఐసిడిఎస్ అధికారి కృష్ణవేణి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. అయితే అధికారులంతా తమ పరిధిలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి ఆయా సంస్థలలో విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న భోజనం, తాగునీటి నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏ స్థాయిలో ఉన్నాయి. ఆర్వో సిస్టంలు, సోలార్ వాటర్ హీటర్లు ఎలా పనిచేస్తున్నాయి? అన్న వివరాలతో నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అయితే నల్లగొండ జిల్లాలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ జిల్లా కలెక్టర్ అధికారులకు ఇంకా దిశా నిర్దేశం చేయలేదు. శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు చేస్తారని కమిటి సభ్యులుగా ఉన్న అధికారులు పేర్కొన్నారు.

- **వారం మాత్రమే గడువు...**

జిల్లాలోని హాస్టల్ వార్డెన్లు, గురుకులాల ఆర్సిఓ లు, పాఠశాల హెడ్ మాస్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గత సోమవారం ప్రజావాణి అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి హాస్టల్ లు, గురుకులాలు, కస్తూరిబాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని, కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎక్కడ లోటుపాట్లు జరిగిన వారిపై చర్యలు తీసుకుంటామని, ఎటువంటి సాకులు చెప్పవద్దని హెచ్చరించారు. అధికారులు తమ పద్ధతిని మార్చుకోవడానికి వారం గడవు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇదే విషయాన్ని ఆయా సంక్షేమ శాఖల అధికారులు వెల్లడించారు.

- **పర్యవేక్షణ సరిగ్గా సాగినా..!**

నల్లగొండ జిల్లాలో మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణ సరిగ్గా జరగాలంటే జిల్లా స్థాయిలో జిల్లా అధికారి పర్యవేక్షణ ఆయా శాఖలపై నిత్యం ఉండాలని పలువురు విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రతి హాస్టల్, గురుకులం, ప్రభుత్వ పాఠశాల, కస్తూరిబాలు, అంగన్వాడి కేంద్రాలలో ఫిర్యాదుల పెట్టను ఏర్పాటు చేసి వచ్చిన ఫిర్యాదులను జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షణలో పరిష్కరించబడాలనిపేర్కొంటున్నారు. మెనూ చాట్ ఏర్పాటు చేయాలని, విద్యాహక్కు చట్టం, పౌర సేవ పత్రం ప్రకారం ఫిర్యాదుల పెట్టే ద్వారా వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం చూపుతూ, సలహాలు సూచిస్తూ, నెలవారి ఖర్చుల వివరాలను కూడా డిస్ ప్లే చేయాలని వారు కోరుతున్నారు. అయితే నూతనంగా ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ ఏ మేరకు విద్యార్థులకు న్యాయం చేస్తుందో.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలనే లక్ష్యం ఏ మేరకు నెరవేరుతుందో వేచి చూద్దాం.

## ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి సంబంధం లేదు

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 28): నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని



మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

## రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..!

## పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు

హైదరాబాద్,నవంబర్ 28 : తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.



# కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### ఫీజులు కోసం వేధిస్తున్నారని అస్సాం విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

కోదాడ టౌన్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):
అస్సాం రాష్ట్రానికి చెందిన విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన కోదాడ పట్టణంలోని స్నేహ నర్సింగ్ కళాశాలలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు ,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అస్సాం రాష్ట్రానికి చెందిన నర్గెస్ పర్బిన్ అనే యువతి స్నేహ నర్సింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం హాస్టల్లో



ఉండి చదువుతుంది. కాగా వేధింపులతో యాజమాన్యం కళాశాలలో ఫీజు చెల్లించాలని ఇబ్బందులు గురి చేసారని వేధింపు లు తట్టు కోలేక శానిటైజర్ తాగిందిదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎదురు మాట్లాడితే ఇష్టం వచ్చినట్లు దూషిస్తున్నారని తెలిపారు. కాగా కళాశాలలో విద్యార్థిని శానిటైజర్ రాత్రి తాగడం తో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వార్డెన్ తీసుకొని వచ్చారు. అప్పటినుండి ట్రీట్మెంట్ జరుగుతూనే ఉంది. కానీ యాజమాన్యం మాత్రం పత్తా లేకుండా పోవడంతో బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి కళాశాలను సందర్శించి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలను సహ విద్యార్థులను అడిగి తెలుసుకొని తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై కళాశాల యాజమాన్యాన్ని వివరణ అడగగా కళాశాల ఫీజు అడిగడం వలన ఈ విధంగా చేసుకుంది అని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రమైన భోజనం అందించాలి: పెసరు లింగారెడ్డి

రాజాపేట, నవంబర్ 28( ప్రజా జ్యోతి)
విద్యార్థులకు శుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. గురువారం రాజాపేట మండలం లోని నెమిల



ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. వంట సరుకులను పరిశుభ్ర మైన పాత్రలలో నిల్వ చేసుకోవాలని, వంటగది పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి తెలియజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ , ఉపాధ్యాయులు మమత, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకురాలు సుజాత,రజిత తదితరులు పాల్గొన్నారు.

# చౌటపల్లి గ్రామంలో రోడ్డుపైన ధర్నాకు దిగిన మహిళలు

మఠంపల్లి నవంబర్ 28 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామం లో ప్రధాన రహదారి పై ధర్నాకు చేస్తున్న మహిళలు రోడ్డు సరిగ్గా లేదని గుంతల మాయంగా మారిందని,సిమెంట్ ఇండిస్ట్రీ లు ఉండటంతో భారీ వాహనాలు తిరగటం వల్ల దుమ్ము,దూళి ఇంట్లోకి చేరి ఆరోగ్యం పాలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లు గుంతల మాయంగా మారి దుమ్ము ఇళ్లలోకి వస్తూ జబ్బులకు గురవుతున్నామని ఆందోళన బాట పట్టిన గ్రామస్తులు రోడ్డుకు అడ్డంగా ట్రాక్టరు,బైకులు పెట్టి ధర్నా చేస్తున్న గ్రామస్తులు చిరు వ్యాపారులు,టిఫిన్ సెంటర్లు నడపలేక పోతున్నామని అవేదన యదేచ్ఛగా మట్టి లారీలు,చెరువు కట్టల ఆధునీకరణ పేరుతో అడ్డగోలుగా తిరుగుతున్నాయని అన్నారు.అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.త్వరితగతిన రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని మహిళలు కోరుతున్నారు.



## మీ సమస్యలు నా దృష్టిలో ఉన్నాయి

మొదటిపేజీ తరువాయి..

మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో మొదటి నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ తరఫున విజ్ఞప్తి చేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల పై ఒక పాలసీని తయారు చేస్తున్నామని, దానికి అనుకూలంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇంటి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ వర్గానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జూలకంటి అశోక్ రెడ్డి, నేతి ఉపేందర్, ఎం. రాంప్రసాద్, ఉయ్యాల లింగయ్య, రవీందర్ రెడ్డి, ఎండి సయ్యద్, అశ్వాక్ అహ్మద్, రామకృష్ణ, బజరంగ్ ప్రసాద్, సోమ చంద్రశేఖర్, సత్యం, దశరథ, విజయ్ కుమార్, గుడిపాటి శ్రీనివాస్, అశోక్, మాధురి యాదగిరి, మీసాల శ్రీను, లింగయ్య, వెంకన్న, బాలరాజు, కృష్ణ, శ్రీను, భాస్కర్, రవి, మట్టయ్య, కంది శ్రీను, కోటగిరి రామకృష్ణ, చిక్కుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రైతులందరికీ రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి..

పెరగడంతో పాటు సాగు ఆయకట్టు పెరుగుతుందన్నారు.బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 18 సంవత్సరాల తన చిరకాల వాంఛ నెరబొరబోతుందని అన్నారు. రైతు రుణమాఫీని కూడా పూర్తిస్థాయిలో రైతులకు చెల్లిస్తామని స్పష్టం చేశారు.నల్గొండ పట్టణంలో రూ.110 కోట్లతో స్పెషల్ డెవలప్మెంట్ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు పలు అభివృద్ధి పనులు, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన,
రూ.275 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల భవనాన్ని సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా పాత టౌన్ హాల్ లో కొత్తగా జిల్లా గ్రంథాలయంకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు రూ.100 కోట్లతో లతీఫ్ షాప్ దర్గా, బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డులకు శంకుస్థాపన చేయడానికి ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్టిమేట్ వేయడం జరిగిందని వెల్లడించారు. వీలైతే వీటిని కూడా సీఎంతో శంకుస్థాపన చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో పాటు ఎంపీ,ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు.శుక్రవారం సీఎం పర్యటనకు సంబంధించి ఖచ్చితమైన తేదీని ప్రకటించి చెబుతానని పేర్కొన్నారు.



జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మూసితో ఎక్కువ నష్టపోయేది, అనారోగ్యం పాలయ్యేది నల్లగొండ జిల్లా ప్రజలేనని అన్నారు. మూసి ప్రక్షాళనతో న్యాయం జరుగుతుందన్నారు. ఎస్ఎల్బిసి సొరంగ మార్గానికి సంబంధించి రెండు మిషన్లు త్వరలో జిల్లాకు చేరుకుంటాయని, 20 నెలల్లోనే సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామని అన్నారు. దీంతో ఎంఆర్పితో పని లేకుండా నీళ్లు వస్తాయని తెలిపారు.

### 500 కు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే...

దేశంలో ఎక్కడలేని విధంగా రూ 500 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల కరెంటును కూడా ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. నెలకు రూ.300 కోట్లను భరిస్తూ మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.
ఇలాంటి సంక్షేమ పథకాలు బిజెపి అధికారాల్లో ఉన్న రాష్ట్రాలలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. దీనికి ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 నెలలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు.కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేయగా వాటిని భరిస్తూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతుంటే మోడీ విమర్శించడం శోచనీయమన్నారు.

- **30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు..**

30 వేల కోట్లతో చేపట్టబోయే రీజినల్ రింగ్ రోడ్డు శంకుస్థాపనకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రి గట్కరిని కూడా కలిసి ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, నిధుల కోసం కేంద్ర మంత్రులను కలవడం జరుగుతుందని వెల్లడించారు. మా పాలనను మోడీ విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తాం కానీ రాజకీయంగా కొట్లాడుతామన్నారు. హైదరాబాద్, విజయవాడ రోడ్డును కేంద్రమంత్రి గట్కరితో చర్చించి ఫైనల్ చేయడం జరుగుతుందన్నారు. నల్గొండ రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్లు పిలవడం జరిగిందని, అవి కూడా త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

- **కేటీఆర్ ది నా స్థాయి కాదు..కెసిఆర్ వస్తే మాట్లాడుతా...**

బిఆర్ఎస్ పార్టీలో ప్రతిపక్ష నాయకుడు ఎవరో చెప్తే వారు మాట్లాడితే తాను సమాధానం చెప్తానని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.కెసిఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని ఏడు లక్షల కోట్లు అప్పు చేసి ఫామ్ హౌస్ లో పండుకున్నాడని విమర్శించారు. అల్లుడు హరీష్ రావు, కొడుకు కేటీఆర్ గురుకులాల గురించి మాట్లాడితే తాను సమాధానం చెప్పనని, వాళ్లు నా స్థాయి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్ వచ్చి మాట్లాడాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశ నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బుగోని రమేష్ గౌడ్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ లో ప్రత్యేక ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి, నవంబర్,28(ప్రజా జ్యోతి): 2024 -25 విద్యా సంవత్సరంలో ఓపెన్ ఇంటర్ లో ప్రవేశాలు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు డిసెంబర్ 2 నుంచి 11 లోపు ప్రవేశాలు పొందవచ్చున్నారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు అభ్యాసకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశాలకు ఇదే చివరి అవకాశమని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ 9160389007 ను సంప్రదించాలని ఆయన కోరారు.



## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు: సీఐ శ్రీను నాయక్

తుంగతుర్తి, నవంబర్ 28, (ప్రజా జ్యోతి): సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం



ఉందని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గురువారం ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో సీసీ కెమెరాల ఏర్పాటుపై మండల కేంద్రంలోని షాపుల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. షాపుల యజమానులు తమ షాపుల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు సహకరించాలని తెలిపారు.

## విద్యా ,ఉపాధి అవకాశాలు కల్పించాలని ధర్నా

నాంపల్లి,నవంబర్,28(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో పేద, మధ్య తరగతి బీసీ, ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ ప్రజలకు ఇల్లు, ఉచిత విద్య, వైద్యం, భూమి, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డిఎస్పీ మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్ ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇకనైనా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రిలే నిరహార దీక్షలు, ఆమరణ దీక్షలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గిరి మహారాజ్, మండల నాయకుల కొండల యాదవ్, గిరి రావణ్, చిరంజీవి, సురేష్,నరేందర్, రాజు, శివన్, రమేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# విగ్రహాల గోడపత్రిక ఆవిష్కరణ

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ 1 మరియు 2 వార్డులో విగ్రహ




ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జ్యోతిభా పూలే, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, పోచంపల్లి మాజీ జడ్పీటీసీ స్వర్గీయ కొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ గోడపత్రికను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీన మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం అభినందనీయమని మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఆధ్యక్షుడు భారత లవ కుమార్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి చెన్నకేశవ దేవస్థానం చైర్మన్ సన్న నర్సింహా యాదవ్ ఇట్టమోని నరేందర్ పవర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండమడుగు కృష్ణస్వామి ప్రధాన కార్యదర్శి కొండమడుగు పాండు కాంగ్రెస్ వార్డ్ అధ్యక్షులు ఇట్టమోని మహేష్ ఇట్టమోని నరసింహ బండారు శేఖర్ రెడ్డి ఒంటెద్దు ఎల్లయ్య పోతగల్ల నరసింహా



కొండమడుగు మల్లేశం కొండమడుగు స్వామి కొండమడుగు సత్తయ్య కొండమడుగు నరసింహా కొండమడుగు యాదయ్య కొండమడుగు చంద్రశేఖర్ కొండమడుగు భాస్కర్ కొండమడుగు శ్రీకాంత్ పోతగాళ్ల తరుణ్ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం జన జాతర సభను జయప్రదం చేయండి

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)

చౌటుప్పల పట్టణంలో సిపిఎం జిల్లా మూడవ మహాసభల సందర్భంగా డిసెంబర్ 15న వేలాది మందితో నిర్వహిస్తున్న సిపిఎం జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర సభ్యులు కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చినారు. గురువారం పట్టణ పరిధిలోని సిపిఎం కార్యాలయంలో మండల పట్టణ సిపిఎం నాయకత్వంతో కలిసి నర్సింహా మహాసభలను జయప్రదం కోరుతూ బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడు మహోజ్వల పోరాట చరిత్ర కలిగిన సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలు డిసెంబర్ 15 ,16 ,17 తేదీలలో చౌటుప్పల పట్టణంలోని ఎస్.ఎం.రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా ఏర్పాటు సంతోషమే కానీ అనేక సమస్యలు నేటికీ జిల్లా ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు.

ఆనాటి ప్రభుత్వం జిల్లా ఏర్పాటు సందర్భంగా అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగింది జిల్లాలో విద్య, వైద్యం, ప్రాజెక్టులు, కాలువలు, సంక్షేమం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ ప్రభుత్వం దిగి ఈ ప్రభుత్వం వచ్చినా నేటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడ లాగే సమస్యలు ఉన్నాయని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు, కలెక్టరేట్ ముందు 48 గంటల దీక్షలు, మూసి జల కాలుష్యానికి వ్యతిరేక పోరు యాత్రలు చేసి సమస్యలను ఎజెండా మీదికి తెచ్చి పరిష్కారం కోసం ముందుండి పనిచేసింది, పని చేస్తుంది అన్నారు. ఇప్పటికీ జిల్లాలో సాగునీటి సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి, చేతివృత్తులు, కాలుష్యం, మహిళా, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కాక ఎదురు చూస్తున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించి నూతన పోరాటాలను రూపొందిస్తామని తెలియజేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తోపాట జిల్లా, మండలా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ సభలన సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరినారు. ఇంకాఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మున్సిపల్ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పట్టణ నాయకులు అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తప్పిపోయిన పత్రాలు

పెన్ పహాడ్ నవంబర్28 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన యడ్ల మల్లేశ్వరి భర్త అంజిరెడ్డికి సంబంధించిన సూర్యాపేట లో 1654/82 నెంబర్ గల ప్లాటు కాగితాలు, ఈనెల 22వ తారీకు శుక్రవారం రోజున పెన్పహాడ్ మండల తాసిల్దార్ ఆఫీస్ కు వెళ్లి, చీదేళ్ల గ్రామానికి ఆటో లో తిరిగి వస్తుండగా ప్లాట్ కు సంబంధించిన పత్రాలు తప్పిపోయాయాని మల్లీశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా పత్రాల కోసం వెతికిన ఉపయోగం లేకపోయిందని, దయచేసి ఇట్టి పత్రాలు ఎవరికైనా దొరికితే సెల్ ఫోన్ నెంబర్ 9985120158 కు తెలియజేయాలని కోరారు.

### ఐ ఏ ఎల్ రాష్ట్ర రెండవ మహా సభను జయప్రదం చేయండి

తుంగతుర్తి,నవంబర్ 28, (ప్రజాజ్యోతి): ఈనెల 30 నుండి హనుమకొండ లో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి



సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కోర్టు ఆవరణంలో సహచర లాయర్ల తో కలిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. హనుమకొండ లోని హరిత హోటల్లో ఈనెల 30,డిసెంబర్ 1 జరిగే మహాసభలో హైకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొంటారని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, న్యాయవాదులు సతీష్, బానోత్ ప్రతాప్, పులిచెర్ల శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన గీత కార్మిక మండల, టౌన్ కమిటీల ఎన్నిక

చిట్యాల నవంబర్ 28 (ప్రజా జ్యోతి) చిట్యాల మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల , చిట్యాల టౌన్ సంఘాల ఎన్నిక బుధవారం జిల్లా అధ్యక్షులు పరిటాల రవి, మండల అధ్యక్షులు మారగోని రమేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.మండల కమిటీ గౌరవ



అధ్యక్షులు పుల్లెంల కోటయ్య గౌడ్, అధ్యక్షులుగా పంతంగి వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులుగా గుణగంటి వెంకన్న గౌడ్, వెంగలి నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శంకర్ గౌడ్, కోశాధికారి అంతటి గణేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.చిట్యాల పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షులుగా ఉయ్యాల మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల స్వామి గౌడ్ , నాతి శ్రీకాంత్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సైదులు గౌడ్, కోశాధికారి వడ్డేగాని వెంకన్నగౌడ్,సహాయకార్యదర్శిగా పంతంగి శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు కల్లెం నరేందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు గురిజ సైదులు గౌడ్, కొంపల్లి రవి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# భావి తరాలకు స్ఫూర్తిప్రదాత

## బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

## జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన పలు పార్టీల నాయకులు

తుంగతుర్తి, నవంబర్ 28,(ప్రజాజ్యోతి): భావితరాలకు స్ఫూర్తి ప్రదాత, బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తుంగతుర్తి అఖిలపక్ష



నాయకులు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... జ్యోతిరావుపూలే మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శిగా, సమసమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాటికొండ సీతయ్య, మల్లెపాక సాయి బాబా, గుండగాని రాములు గౌడ్, జర్నలిస్ట్ ఎండి నజీరుద్దీన్,గోపగాని రమేష్ గౌడ్,పెద్ద బోయిన అజయ్, కందుకూరి ప్రవీణ్,కొండ రాజు, గోపగాని శ్రీను, పులుసు వెంకటనారాయణ గౌడ్,పూసపెల్లి శ్రీను, వెంకటేష్,వంశి అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనను తెలుసుకోవాలి

## బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

## దీక్షా దివాస్.. పురస్కరించుకొని నోటు పుస్తకాల పంపిణి

తుంగతుర్తి, నవంబర్ 28, (ప్రజాజ్యోతి): పతి విద్యార్థి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని తెలుసుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్షదివాస్.. రోజును పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని బండ రామారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయానికి నాటి తెలంగాణ ఉద్యమ నాయకులు కేసీఆర్ నాయకత్వం లో సబ్బండవర్గాల ప్రజలు తిరుగుబాటు చేశారని తెలిపారు. కుల మతాలకు,పార్టీలకు అతీతంగా సాగిన ఈ పోరాటంలో కెసిఆర్ చేసిన ఆమరణ నిరాహారదీక్ష ఒక చారిత్రక ఘట్టం అని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ మహనీయున్ని, ఆయన చేసిన పోరాటాన్ని యువతరానికి తెలియజేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా విని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. 75 సంవత్సరాల రాజ్యాంగం విలువలను ప్రతి ఒక్కరు తెలుసుకోని,వాటిని గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ఫలస వెంకన్న,మాజీ ఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య, ఉ



పాధ్యాయులు హకీమ్,కోటయ్య, గీత, గ్రామస్తులు వెంకన్న,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే

కోదాడ టౌన్ ,నవంబర్ 28 (ప్రజాజ్యోతి) : కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో నిర్మించిన మహాత్మ



జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణలో సబ్బండ వర్గాల ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అణగారిన కులాల ప్రముఖులతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేయడంతో పాటు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పూలే అని అటువంటి గొప్ప నాయకుడి విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినప్పటికీ అన్ని వర్గాల ప్రజలు ఆ మహా నాయకుడికి నివాళులు అర్పించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు.ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ తేదీ కార్యక్రమం విజయవంతం కావడంలో నాయకుల సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్యనారాయణ,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బంగారు నాగమణి, ఈదుల కృష్ణయ్య, చింతాబాబు, ఏపూరి రాజు,చింతలపాటి శ్రీనివాసరావు, భాష బోయిన భాస్కర్, షమీ,బాగ్దాద్,డాక్టర్ బ్రహ్మం, మదీనా మీర, గంధం పాండు,సంగిశెట్టి గోపాల్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మ జ్యోతి బాపూలే 134 వర్ధంతి కార్యక్రమం

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) సామాజిక అసమానతల మీద ఆలు పెరగని పోరాటం చేసిన మహనీయుడు, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అనినకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.




గురువారం జ్యోతిబాపూలే 134 వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన మెస్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజనం అందించండి

### లోపాలు జరిగితే సహించేది లేదు

### - గురుకులంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ, నవంబర్ 28,( ప్రజాజ్యోతి ): విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతూ ఇటీవల కాస్మోటిక్ , మెస్ చార్జీలు పెంచిందని వాటికనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. గురువారం మిర్యాలగూడలోని







సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తో కలిసి భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం నాణ్యత లేకపోవడంపై గురుకుల సిబ్బందిని ప్రశ్నించారు. నాణ్యమైన బియ్యం తెప్పించాలని ఆదేశించారు. హాస్టల్లో టాయిలెట్స్ శుభ్రంగా లేకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే దోమల సీజన్ అని, టాయిలెట్స్ ఇలా ఉంటే రోగాలు వచ్చే అవకాశం ఉందని మరోసారి ఇలా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ తల్లిదండ్రులు గర్వించేలా ప్రభుత్వం అందించే సదు-పాయాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, స్టడీ చైర్స్ లాంటివి అవసరం ఉంటే తెలపాలని, సొంత ఖర్చుతో తాను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సంఘం డైరీలో పిసిబి, రెవెన్యూ అధికారుల తనిఖీలు

మిర్యాలగూడ, నవంబర్ 28,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ శివారులో ఉన్న సంగం డైరీ ప్రాజెక్టు లో గురువారం కాలుష్య నియంత్రణ మండలి (పి సి బి ), రెవెన్యూ, పంచాయతీరాజ్, విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గతంలో వి టి డైరీ పేరు మీద ఉన్న కర్మాగారాన్ని సంగం డైరీ




యాజమాన్యం వాళ్ళు కొనుగోలు చేసి, ఇలాంటి అనుమతులు లేకుండా ఉత్పత్తి సామర్థ్యం పెంచుతున్నారని, విపరీతమైన పొల్యూషన్ వస్తుందని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు పిసిబి ఈ ఈ సంగీత ఆధ్వర్యంలో నల్లగొండ నుండి విజిలెన్స్ టీం, స్థానిక తహసీల్దార్ హరిబాబు, డి ఎల్ పి ఓ రాఘవేందర్, రూరల్ సీఐ కె.వీరబాబు లు కర్మాగారంలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ హరిబాబు మాట్లాడుతూ కర్మాగారానికి గతంలోనే పది ఎకరాలలో నాలా కన్వర్షన్ తీసుకున్నారని, కాలుష్య నియంత్రణ కోసం ఏర్పాటు చేయాల్సిన గ్రీన్ బెల్టు ను పూర్తిగా అమలు చేయకుండానే ప్రాజెక్టు రన్నింగ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. శ్రీనివాస్ నగర్, టీకే తండా తదితర గ్రామాలు నిబంధనల మేరకు 500 మీటర్ల పైగా దూరంలోనే ఉన్నదని, తెలంగాణ ఆదర్శ పాఠశాల మాత్రం సమీపంలో ఉన్నట్లు




గా గుర్తించామని తెలిపారు. తాము పరిశీలించిన అంశాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు తెలిపారు. పి సి బి అధికారిణి సంగీత మాట్లాడితూ జోనల్ ఆఫీస్ నుండి నిబంధనల మేరకు అన్ని అనుమతులు పొంది ఉన్నారని, ప్రజలు ఆరోపిస్తున్నట్లుగా కాలుష్యం నిబంధనలు మేరకే విడుదలవుతుందని, ప్రస్తుతం ప్లాంట్ ట్రయల్ రన్ లోనే ఉన్నదని, పూర్తిస్థాయి రన్నింగ్ లోకి వచ్చిన తరువాత కాలుష్యం వెలుపడే తీరు తెలుస్తుందని కలెక్టర్ ఆదేశాల మేరకు నివేదిక తయారు చేసి అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి-నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

### -సకాలంలో డాటా ఎంట్రీ పూర్తి చేయాలి

త్రిపురారం, నవంబర్ 28(ప్రజాజ్యోతి): విధ్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని



కంపసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ, తెలంగాణ మోడల్ స్కూలల్లోని హాస్టల్లను అకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే మండల కేంద్రంలో త్రిపురారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పరిశీలించి అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందిస్తు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్షేమ హస్టళ్లల్లో వసతులపై నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ధాన్యం కాంటా పూర్తి అయిన రైతులకు సకాలంలో డబ్బులు వస్తున్నాయా అని కొనుగోలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సకాలంలో కొనుగోళ్లు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటు కాంటా పూర్తి అయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కుటుంబ సమగ్ర సర్వే ఫారాల డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని, ఏలాంటి తప్పులు లేకుండా సమగ్రంగా ఆన్లైన్ పూర్తి అయ్యేవిధంగా చూసుకోవాలని అధికారులకు





సూచించారు. సర్వే పత్రాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయ కుమారి, ఎంఈఓ రవి నాయక్, ఎంపీఓ శ్యామల, సీఈఓ నర్సయ్య, సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, ఎంపీఓ సుదీర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్ , తదితరులు ,పాల్గొన్నారు.

## జర్నలిజం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలి

### మండల అభివృద్ధి అధికారి మల్లీశ్వర్

తిరుమలగిరి (సాగర్), నవంబర్ 28, (ప్రజాజ్యోతి): జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని మండల ప్రజా పరిషత్ అధికారి మల్లీశ్వర్, మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అధికారులకు అందజేయడంలో జర్నలిస్తుల పాత్ర ఎనలేనిదని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం విలేకరులు కృషి చేస్తున్నారని తెలిపారు. సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ మండలంలోని పత్రిక విలేకరులందరిని పూలమాల, శాలువాలతో సన్మానించి టీ షర్ట్స్, డైరీలు, పెన్నులను అందజేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమాన్ని అధికారులు పత్రికా విలేకరులు సామాజిక కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ నాగమణి, ఎంపీఓ బిక్షం రాజు, ఎస్సై వీరాశేఖర్, దిన పత్రికల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

